# కర్నూలు । నంద్యాల వార్త

21 జూన్ , 2023 బుధవారం పేజీలు 4


## జగన్ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు పెరిగిపోతున్నాయి

**- రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందా..? : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**

**పత్తికొండ, జూన్ 20, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు పెట్రేగిపోతున్నాయని అసలు రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందా.?అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్లలో జరిగిన సంఘటన భాదాకరమని అమర్‌నాథ్ అను విద్యార్థి తన అక్కను ఈవ్‌టీజింగ్ చేస్తున్నాడని నిలదీసినందుకు పెట్రోల్ పోసి అంటించడం దారుణమని రాష్ట్రచరిత్రలో ఎప్పుడు ఇలాంటి ఘటన జరుగలేదన్నారు. విశాఖలో ఎంపి భార్య, కొడుకును కిడ్నాప్ చేసి బంధించడం, కడపలో డాక్టర్ అచ్చన్న, దళిత వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటన, సిఎం సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళలను అత్యాచారం చేసి చంపితే సిఎం జగన్ ఖండించకపోగా, డిజిపి మాత్రం లాఅండ్‌ఆర్డర్ బాగుందని చెప్పడం ఆశ్చర్యంగా ఉందనా ్నరు. పత్తికొండలో జర్నలిస్టు రాజేష్‌పై దాడి చేయడం కాకుండ



అక్రమకేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ నెల 22న సిపిఐ ఆద్వర్యంలో విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని అన్ని పార్టీలు, ప్రజా, విద్యార్థి సంఘాలు కలిసి రావాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, నాయకులు లెనిన్ బాబు, ఎస్ఎన్ రసూల్, రాజాసాహెబ్ తదితరులున్నారు.

## ఖాకీల దాష్టికానికి యువకుడు బలి..!



**పోలీసుల దాష్టికానికి తోటలైన్‌కు చెందిన చినబాబు అనే యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది... ఎస్ఐ సుబ్బిరామిరెడ్డి, పోలీసులు నాగన్న, ఏసుదాసులు ఆయువకున్ని రాత్రాంత స్టేషన్‌లో ఉంచుకొని నేరం ఒప్పుకో అంటూ చిత్ర హింసలకు గురిచేసి క్రూరంగా పోలీసులు యువకునిపై ప్రవర్తించారు. రోజు స్టేషన్ వస్తే దెబ్బలు తినాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు. దీంతో మనస్థాపానికి గురైన యువకుడు సెల్ఫివిడియో తాను చేయని నేరానికి పోలీసులు కొట్టె దెబ్బలకు తట్టుకోలేక గంగవరం సీతారామాపురం దగ్గరలో రైల్వేట్రాక్‌పై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు.**

**నంద్యాల క్రైం, జూన్ 20, ప్రభాతవార్తః**

నంద్యాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పోలీసుల దాష్టికానికి తోటలైన్‌కు చెందిన చినబాబు అనే యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే తోటలైన్‌కు చెందిన చిన్నబాబు అనే యువకుడు బైక్ దొంగతనం చేశారని సిసి ఫుటేజ్ అధారంగా ఆ యువకున్ని స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ సుబ్బిరామిరెడ్డి, పోలీసులు నాగన్న, ఏసుదాసులు ఆయువకున్ని రాత్రాంత స్టేషన్‌లో ఉంచుకొని నేరం ఒప్పుకో అంటూ చిత్ర హింసలకు గురిచేసి క్రూరంగా పోలీసులు యువకునిపై ప్రవర్తించారు. రోజు స్టేషన్ వస్తే దెబ్బలు తినాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు. దీంతో మనస్థాపానికి గురైన యువకుడు సెల్ఫివిడియో తాను చేయని నేరానికి పోలీసులు కొట్టె దెబ్బలకు తట్టుకోలేనని అవేదన చెందారు. గంగవరం సీతారామాపురం దగ్గరలో రైల్వేట్రాక్‌పై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు.

**పోలీసులను సస్పెండ్ చేయాలి:** తోటలైన్‌కు చెందిన చిన్నబాబు ఆత్మహత్యకు కారుకులైన ఎస్ఐ, పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. చేయని నేరాన్ని ఒప్పించాలని తీవ్రంగా కొట్టడం ద్వారా మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. డయింగ్ డిక్లరేషన్ అధారంగా వెంటనే వారిని అరెస్టు చేసి ఉద్యోగాల నుంచి వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీ కింద డబ్బు వసూలు చేస్తే చర్యలు : కలెక్టర్ డా.సృజన

**ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్యం అందిస్తున్న నిరుపేదలతో డబ్బులు వసూలు చేసే ప్రైవేట్ ఆసుపత్రుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డిస్ట్రిక్ట్ డిసిప్లెనరి కమిటీ తో ఆరోగ్యశ్రీ అంశంపై ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులతో డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన వారి నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులతో మరియు డిస్ట్రిక్ట్ డిసిప్లెనరి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి విచారించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రబుత్వం ఏ ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ మొదలుపెట్టిందో అందుకు సంబంధించిన నాణ్యమైన వైద్య సేవలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని 47 నెట్వర్క్ ఆస్పత్రుల యాజమాన్యలను అదేశించారు.**

**కర్నూలు, జూన్ 20, ప్రభాతవార్త :**

ఇందులో పది ఆసుపత్రుల నుండి ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ వైద్యం చేయించుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు 19 గ్రీవెన్స్ వచ్చాయన్నారు , 19 మంది బాధితుల నుండి రూ1,14,500/- లు వసూలు చేసినట్లు ఫిర్యాదుల అందాయని ఈ అంశంపై సంబంధిత ఆసుపత్రి వారిని ఆరా తీయగా వారి నుండి వచ్చిన సమాధానం సరిగా లేనందున ఫిర్యాదులు అందిన 10 ఆసుపత్రులకు 5,72,500 రూపాయలు పెనాలిటీ వేయడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రామ గిడ్డయ్య, డిసిహెచ్ఎస్ శ్రీనివాసరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రఘు. ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రిలో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య మిత్ర సేవలు అభినందనీయం**

ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందించిన సేవా ఆరోగ్య మిత్రల సేవలు అభినందనీయం అని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఉత్తమ సేవలు





అందించిన ఆరోగ్య సేవా మిత్రలకు ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అమలులో భాగంగా సేవా ఆరోగ్య మిత్రలు ఎంతో కీలక పాత్ర పోషిస్తూ ఉత్తమ సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. అందుకు కృషి చేసిన సేవా ఆరోగ్య మిత్రలకు ప్రతి నెల ఇద్దరినీ ఎంపిక చేసి ప్రశంస పత్రంతో పాటు నగదు పురస్కారం ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ మాసానికి గాను అమీలియో ఆసుపత్రి సేవా ఆరోగ్య మిత్ర డి.శాంతకుమారి, మే మాసానికి గాను గౌరీ గోపాల్ ఆసుపత్రి సేవా ఆరోగ్య మిత్ర జి.శరణ్యలకు ప్రశంస పత్రంతో పాటు ఒక్కొక్కరికి 5వేలు చొప్పున నగదు పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియను.. పరిశీలించిన సబ్ కలెక్టర్

**- సచివాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి**
**- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**ఆదోని రూరల్, జూన్ 20, ప్రభాతవార్త**

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన జగనన్న భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా మొదటి విడతలో ఆదోని డివిజన్‌లోని 57గ్రామాల్లో లక్ష20వేల పైచిలుకు ఎకరాలు రీ సర్వే పూర్తి చేసుకున్న భూములకు గ్రామ సచివాలయం పరిధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించుటకు భూములు, ఆస్తులు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియలో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయం లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. ఈయన వెంట పలువురు అధికారులు వున్నారు.



## మైనర్ బాలికపై అత్యాచార యత్నం

**ఫోక్సో చట్టం కింద కేసు నమోదు**

**గోనెగండ్ల, జూన్ 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో సోమవారం రాత్రి మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తి తన భార్యతో కలిసి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడాలని పథకం వేశారు. దీంతో సోమవారం రాత్రి అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తి భార్య మైనర్ బాలికను బహిర్భూమికి వెలదాం రమ్మని పిలిచింది దీంతో బాలిక



నమ్మకంతో ఆమెతో కలిసి వెళ్లింది. బహిర్భూమి ప్రాంతంలో చెట్ల చాటున ఉన్న వ్యక్తి బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరడంతో అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తి పారిపోయాడు. భాదితురాలు మైనర్ బాలిక కావడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ గట్టి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

**మైనర్ బాలికకు న్యాయం చేయాలంటూ ధర్నా :-** మైనర్ బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తిని సహకరించిన భార్యను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం గంటపాటు ఎమ్మిగనూరు-కర్నూలు రహదారిపై భాదిత కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ధర్నా చేశారు. పోలీసులు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ తిమ్మారెడ్డి భాదితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో భాదిత కుటుంబీకులు శాంతించి ధర్నాను విరమించారు.

## మద్యం మత్తులో.. దారుణ హత్య..!

**- విచారణ చేపట్టిన పోలీసులు**

**ఆదోనిటౌన్, జూన్20, ప్రభాతవార్త ;**



మద్యం మత్తులో సోమవారం మండిగిరి కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శంకర్(40)ను దారుణంగా హత్య చేశారని త్రీటౌన్ సీఐ నరసింహరాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. మృతుడి కుమార్తెలు ఉష, శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం ఐదుగురు వ్యక్తులు కలిసి ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు సమీపంలో మద్యం తాగారు. ఒకరినొకరు మాటలు పెంచుకుని ఘర్షణ చోటు చేసుకుంది. అక్కడి నుంచి ఎమ్మిగనూరు బైపాస్ వద్దకు వచ్చారు. కోసిగి మండలం కందుకూరు గ్రామానికి చెందిన రామలింగడు కట్టెతో అతి దారుణంగా శంకర్‌ను కొట్టారు. అపస్మారక స్థితిలో ఉన్న శంకర్‌ను స్థానికులు ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం శంకర్‌ను కర్నూలుకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడని తెలిపారు. మద్యం మత్తులో అతి దారుణంగా హత్య చేసినట్లు విచారణలో తేలిందని, కోసిగి మండలం కందుకూరుకు చెందిన రామలింగడుతో పాటు ఆదోనికి చెందిన జగన్నాథరెడ్డి, జయరామరెడ్డి, ఆటో రామకృష్ణలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మృతుడికి భార్య వరలక్ష్మి, ఐదు మంది ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఇళ్లల్లో పనిచేస్తూ శంకర్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.

**- మాకు న్యాయం చేయండి ; మృతుడి కుమార్తెలు**

మా నాన్నను స్నేహితులే హత్య చేశారని మృతుడి కుమార్తెలు ఉష, శిరీషా, పూజ, వైష్ణవి, అంబిక, కుమారుడు కృష్ణ తెలిపారు. మా నాన్న ఆటోను నడిపేవాడని, అమ్మ ఇళ్లల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారని చెప్పారు. మా నాన్నను దారుణంగా హత్య చేయడం వల్ల మాకు దిక్కులేదని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.



## ప్రముఖ విద్యాసంస్థల అధినేత వైసీపీలో చేరికకు.. ముహుర్తం ఖరారు..!?

**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్తః**

**నంద్యాల జిల్లాలో ప్రముఖ విద్యాసంస్థల అధినేత గురవారం నాడు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.**

గతంలో కాంగ్రెస్ ప్రభుత వ్వంలో రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో విద్యాసంస్థలు ఒక్కొక్కటి నెలకొల్పి వివిధ రకాల పేర్లతో సుమారుగా 8 నుంచి 10 విద్యాసంస్థలను నడుపుతున్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, డిఫార్మసీ సిబిఎస్‌ఈ సిలబస్‌తో విద్యాసంస్థలను నెలకొల్పి దిగ్విజయంగా నడుపుతున్నారు. మాజీ మంత్రికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ నంద్యాల్లో కౌన్సిలర్‌గా పోటీచేసి రాజకీయ రంగ ప్రవేశం కూడ చేశారు. గతంలో ప్రముఖుల వద్ద సిఏగా పనిచేసిన అనుభవం ఉంది. ఒక సామాజిక వర్గానికి ముఖ్య అధినేతగా ఉన్న ఈ వ్యక్తి వైసీపీలో చేరతారని పట్టణంలో పలువురి నోట ఊహాగానాలు వెలువడుతున్నాయి. అదేనిజమైతే టిడిపి పార్టీకి కొంతశాతం ఓట్ల గండిపడే సూచనలు ఉన్నాయి. అయితే మాజీ మంత్రి వ్యూహంలో ఒక భాగమా ఇది అనే సందేహాలు కూడ పలువురు అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. ఇటీవల తన ఇంటిని కూడ వాస్తురీత్యా మార్పులు చేసుకున్నారన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి. గురువారం నాటికి ఈ విషయంపై తేటతెల్లం కానుంది.

## ఎరువులు, దుకాణాలపై అధికారుల దాడులు

**: రూ.2.41 లక్షల వరివిత్తనాల అమ్మకం నిలుపుదల**
**: అనుమతులు లేని 24.75 లీటర్ల బయోస్టిమ్‌లెంట్ సీజ్**



**నంద్యాల విద్య, జూన్ 20, ప్రభాతవార్తః**

జిల్లాలో జిల్లా కలెక ్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వ్యవసాయశాఖ ప్రక్షాళన చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు ఆదేశాల మేరకు నంద్యాల వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్, ఏఓ ప్రసాద్‌రావు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఇందులో నంద్యాలలోని సుదర్శన ట్రేడర్స్, శ్రీలక్ష్మీవెంకట పద్మావతీ ట్రేడర్స్ శ్రీజగదీశ్వర సీడ్స్, శ్రీ మహాలక్ష్మీ సీడ్స్, శ్రేష్టి సీడ్స్‌లలో అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీలక్ష్మీవెంకటపద్మావతీ ట్రేడర్స్‌లో ప్రభుత్వం ద్వారా అనుమతులు లేని 24.75 లీటర్ల సుమారు రూ.41,648 విలువ చేసే బయోస్టిమ్‌లెంట్‌లను 75 క్వింటాళ్ళ రూ.2.41 లక్షలు విలువచేసే వరి విత్తనాలను అమ్మకాలు నిలుపుదల చేశారు. విత్తన దుకాణ యజమానులు ప్రభుత్వం నుంచి అనుమతులున్న విత్తనాలను, పురుగుమందులను ఎరువులను మాత్రమే అమ్మాలని స్టాక్‌బోర్డు ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని సూచించారు. పురుగు మందులు ఎరువులు కొన్న ప్రతి రైతుకు ఖచ్చితంగా బిల్లు ఇవ్వాలన్నారు. అక్రమంగా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తి ఉండదు - ఎమ్మెల్యే కాటసాని**

బనగానపల్లె, జూన్20, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణ పొదుపు భవనంలో జగనన్న సురక్ష శిక్షణ కార్యక్రమాన్ని బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండల అభివృద్ధి అధికారులు మరియు తహసీల్దార్లు వారితోపాటు గ్రామ పంచాయతీ సెక్రటరీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



2లో

## సన్సద్ ఆదర్శ్ గ్రామయోజనతో గ్రామాలు సస్యశామలం

**- జిల్లా కలెక్టరు, ఎంపీ పోచా**

**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్తః ప్రతినిధి:**

జిల్లాలో సన్సద్ ఆదర్శ్ గ్రామయోజన కింద ఎంపిక చేసిన ఐదు గ్రామ పంచాయితీలు సమగ్ర అభివృద్ధితో సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలానితో కలిసి నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సెంటనరీ హాల్ సన్సద్ ఆదర్శ్ గ్రామయోజన పథకంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల మండలంలోని చాబోలు, జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల, ఉయ్యాలవాడ మండలంలోని బోడెమ్మనూరు, శిరివెళ్లమండలంలోని గోవిందపల్లె, కోవెకుంట్లమండలంలోని రేవనూరు గ్రామాలను ఆదర్శగ్రామ యోజన కింద ఎంపిక చేశామన్నారు. ఈగ్రామాల్లో అధికారులు వారానికి ఒకసారి పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకొని అన్వేషించి పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని నోడల్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు సభ్యులు దత్తత తీసుకున్న ఐదు గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడం, మెరుగైన ప్రాథమిక సౌకర్యాలు, అధిక ఉద్పాదకత, జీవనోపాధి అవకాశాలు, విస్తృత సామాజిక సమీకరణ తదితర అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శగ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు. చాబోలు గ్రామానికి డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, పారుమంచాల గ్రామానికి ఏపిఎంఐపి ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, బొడెమ్మనూరు గ్రామానికి పట్టుపరిశ్రమశాఖ డిడి పరమేశ్వరీ, గోవిందపల్లె గ్రామానికి పశుసంవర్ధకశాఖ జేడి, రేవనూరు గ్రామానికి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావులను ఇంచార్జ్ అధికారులుగా నియమించారు. ప్రభుత్వ నిధుల కేటాయింపునకు ఎదురుచూడకుండా అయా గ్రామల్లోనే నిధులు సమకూర్చుకునేందుకు స్థానికంగా వనరులను అన్వేషించాలని, గ్రామ సర్పంచ్‌లను, అధికారులను ఆదేశించారు.




## క్రీడలను ప్రొత్సహిస్తాం

**- తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్**



**కర్నూలు న్యూసిటి, జూన్ 20, ప్రభాతవార్తః**

కర్నూలులో క్రీడలను ప్రొత్సహించేందుకు టీజివి సంస్థలు ఎప్పుడు ముందుంటాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలో ఈనెల17,18 తేదిల్లో నిర్వహించిన ఫ్రెండ్స్ ప్రీయర్‌లీగ్ నైట్ క్రికెట్ పోటీల విజేతలకు ఆయన మౌర్యా ఇన్‌లో బహుమతులను ప్రధానం చేశారు. సుంకేసుల రోడ్డులోని అరీనా 24 మైదానంలో ఈపోటీలు నిర్వహించారు. కారొ ్పరేటర్ పరమేష్ అధ్వర్యంలో జరిగిన ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు టీజీ భరత్ టీజివి సంస్థల తరపున బహుమతులు అందజేశారు. మొదటి విజేతగా నిలిచిన బంగారుపేటకు చెందిన జోసెఫ్ 11వ టీమ్‌కు రూ.25 వేల చెక్కును, రన్నర్‌గా నిలిచిన కలీల్‌వాడకు చెందిన మాజిద్ 11వ టీమ్‌కు రూ.15 వేలు చెక్కును టీజి భరత్ అందజేశారు. వీటితో పాటు ట్రోఫిలు అందజేశారు. నైట్ క్రికెట్ టోర్నమెంట్లో 36 జట్లు, పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. టీజీ భరత్ క్రీడలను ప్రొత్సహించేందుకు తాము ఎప్పుడు ముందుటామన్నారు. ప్రతిఒక్కరు ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని ఆయన సూచించారు. జుబేర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా.. గంగమ్మ జాతర

**ఉయ్యాలవాడ, జూన్ 20, ప్రభాతవార్తః**

ఉయ్యాలవాడ మండలంలోని ఆర్ జంబులదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మదేవాలయం 41వ రోజు పండుగ సందర ్బంగా ఘనంగా గంగమ్మ జాతర నిర్వహించారు. సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు జాతర జరిగింది. సోమవారం రాత్రి కాటమరాజు కథ గంగమ ్మ సుద్దులు జరిగాయి. మంగళవారం గ్రామంలో ప్రతిఒక్కరు మేళతాళాలతో బోనాలు తీసుకువెళ్లి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి కాయకర్పూరాలు అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈసందర ్బంగా మాజీ ఎంపిటిసి అహ్వానం మేరకు మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ గంగమ్మను దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ ప్రసాద్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆయన అనుచరులు గంగమ్మను దర్శించుకొని అతిథ్యం స్వీకరించారు. ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జీ భూమా కిశోర్‌రెడ్డి పవన్‌కుమార్, వాసు కుమార్ ఆహ్వానం మేరకు గంగమ్మగుడిలో అమ్మవారిని దర్శించుకొని ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి ) : ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రతిపక్ష నేతగా 3వేలకు పైగా కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకుని నవరత్నాల పథకాల ద్వారా అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. అధికారం చేపట్టి ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంకా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనివారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి ఆగస్టునెల 1వ తేది వరకు నెలరోజులపాటు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామ సచివాలయానికి మండల తహసీల్దార్ మరియు మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో టీమ్‌లుగా ఏర్పాటు ఆ గ్రామ సచివాలయ పరిధిలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్లు వారి సమస్యలకు పరిష్కారం దొరికేటట్లు జగనన్న పెద్దన్నగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాబట్టి బనగానపల్లె నియోజక వర్గంలోని అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిచేకూర్చేలా ఆయా గ్రామాల సచివాలయాల్లో అధికారులు స్పందన కార్యక్రమం ద్వారా అక్కడే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత అయ్యేటట్లు సమస్యకు పరిష్కారం అధికారులు అందించడం జరుగు తుందని ఆయన అన్నారు.దీన్ని బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రతి అర్హుడైన పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికి జగనన్న ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని అలాంటి నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సమయం ఆసన్నమైందని కాబట్టి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్లబొల్లి మాటలతో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారి మోసాలను పక్కనబెట్టి ప్రజలకు ఎవరైతే మేలు చేశారో ఏ ప్రభుత్వం వల్ల మీకు మేలు జరిగిందో ఆ ప్రభుత్వానికి మళ్లీ అధికారం ఇవ్వాలని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అలాగే శాసనసభ్యునిగా కాటసాని రామిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అవుకు,బనగానపల్లె మండల తహసీల్దార్లు శ్రీనివాసులు,కొలిమిగుండ్ల మండల తహసీల్దార్ అల్‌ఫ్రెడ్,కోవెలకుంట్ల తహసీల్దార్ పుష్పకుమారి, సంజామల మండల తహసీల్దార్,అవుకు మండల వైఎస్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైఎస్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి,కోవెలకుంట్ల మండల సచివాలయ కన్వీనర్ లాయర్ మాధవరెడ్డి,కొలిమిగుండ్ల మండల సచివాలయ కన్వీనర్ మొలక రాజారెడ్డి,పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**హొలహర్వి,జూన్ 20,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అర్గెరి వైద్యాధికారి గంగాధర్ అన్నారు. మంగళవారం అర్గెరి పిహెచ్‌సిలో సీజనల్ వ్యాధుల పట్ల ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి పారిశుద్ధ్య లోపం వల్ల డెంగ్యూ,మలేరియా తదితర విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు పర్యటించి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందించాలన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలకు తప్పనిసరిగా నెలసరి టీకాలు వేయాలని ఆదేశించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులు పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**హొళగుంద,జూన్ 20,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సింగిల్‌విండో డైరెక్టర్ మేలిగిరి మల్లికార్జున,వైసిపి నాయకులు జయన్నలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో నూతన పైప్‌లైన్ మరమత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని బిసి కాలనీలో గత కొన్నేళ్లుగా కొళాయి నీటిసరఫరా లేక బిసి కాలనీవాసులు తాగునీటి కష్టాలు ఎదుర్కొనేవారన్నారు. ఈ విషయం గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి జడ్‌పిటిసికి తెలియజేశామన్నారు. జడ్‌పిటిసి వెంటనే స్పందించి నూతన పైప్‌లైన్ మరమత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించడంతో మంగళవారం వైసిపి నాయకులు నూతన పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో జగనన్న పాలనలో రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న,తిమ్మప్ప,వెంకటేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రదానోత్సవం

**గడివేముల, జూన్20, ప్రభాతవార్త :** మండలంలోని గడిగరేవుల గ్రామ జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో ఉత్తీర్ణులైన టాపర్స్‌కు నగదు బహుమతులను అందజేశారు. ఇందులో వల్లపు నాగేంద్రకుమార్ 495 మార్కులతో మొదటి బహుమతి రూ.3 వేలు అందుకున్నారు. షేక్ ఇంతియాజ్ 481 మార్కులు, రెండో బహుమతి రూ.2 వేలు, ఎస్.హారిక 451 మార్కులు మూడో బహుమతి రూ.1000 బహుమతులను అందుకున్నారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నగరి శ్రీనివాసులు మొదటి బహుమతి విద్యార్థికి రూ.5 వేలు, రెండోస్థానం వహించిన విద్యార్థికి రూ.3 వేలు, మూడోస్థానం వహించిన విద్యార్థికి రూ.2 వేలు నగదు బహుమతులను అందజేసినట్లు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ తెలిపారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు మరింత శ్రద్ధతో చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. గ్రామ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నవాట్ నుంచి విద్యార్థులు చదువుపైన శ్రద్ధ చూపాలన్నారు. మనం సాధించిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి కీర్తిని తెచ్చి పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందప్రసాద్, ఎంపీటీసీ సావిత్రి, స్కూల్ చైర్మన్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయం కోసం పనిచేయాలి

**– డోన్ నియోజకవర్గ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు**

**బేతంచెర్ల,జూన్20,ప్రభాతవార్త:** మండలంలోని బీసీ కులానికి చెందిన వారందరూ టీడీపీ విజయం కోసం పనిచేయాలని డోన్ నియోజకవర్గ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు టీడీపీ బీసీసెల్ మండల అధ్యక్షులు చంద్ర,పట్టణ అధ్యక్షుడు టైలర్ రాముడుల అధ్యక్షతన బీసీసెల్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎర్రమల నాయుడు,టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమేనని వారన్నారు.డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డిని బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి అత్యధిక మెజార్టీతో రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి,మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు.ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు కౌన్సిలర్లు పూజారి రామాంజనేయులు,నాయకులు వెంకటరాముడు, రామ్మూర్తి, రాధాకృష్ణ,వెంకటరాముడు,ఆవుల రామకృష్ణ,చింతకాయల విజయ్‌కుమార్, అయ్యస్వామి, గుడిసె మద్దిలేటి,తిమ్మరాజు,మధుసూదన్,మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన టీడీపీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులు.. సక్రమంగా పనిచేయండి

**: విత్తన తనిఖీలు, శాంపిల్స్ తీయడంలో వ్యవసాయ శాఖ అధికారులపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి**

**కర్నూలు, జూన్ 20, ప్రభాతవార్త :** ఖరీఫ్ అయిపోతోంది..విత్తనం వేయడం కూడా మొదలయింది..విత్తన దుకాణాల తనిఖీలు, శాంపిల్స్ తీయడం మాత్రం పూర్తి కాలేదు.. వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు బాగాలేదు అని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్ట పోకూడదని ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి కలెక్టర్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు..కానీ ఈ అంశంలో జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల పని తీరు ఏమి బాగోలేదన్నారు. కృష్ణా, గోదావరి జిల్లాల్లోగా మన జిల్లాలో వ్యవసాయం ఎక్కువ లేక పోయినా కూడా ఎందుకు పని సరిగా చేయలేకపోతున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.. విత్తన నాణ్యతకు సంబంధించి ప్రతి రోజూ పత్రికల్లో వ్యతిరేక కథనాలు వస్తున్నాయన్నారు. విత్తనాలు విక్రయించే షాపులన్నీ తనిఖీ చేయాలన్నాం.. నిర్దేశించిన మేరకు శాంపిల్స్ తీయాలని చెప్పాం.. అయినా సగం కూడా చేయలేదు.. రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయిన తర్వాత నిద్ర లేచి లాభమేంటి అని కలెక్టర్ ఆవేదన తో ప్రశ్నించారు.. 6 ఏ కేసులు పెట్టక పోతే ప్రజల్లో కాన్ఫిడెన్స్ ఎలా వస్తుంది అని అధికారులను కలెక్టర్ నిలదీశారు. 732 ఔట్లెట్స్ ఉంటే అందులో కేవలం 349 మాత్రమే తనిఖీ చేశారని,.మిగతా వాటిని ఎందుకు తనిఖీలు చేయలేదని కలెక్టర్ ప్రశ్నించారు.. ఏప్రిల్ మాసంలో విత్తన దుకాణాల తనిఖీలు మొదలు పెట్టి జూన్ మాసంలో పూర్తి చేయాల్సిన తనిఖీలను 50 శాతం కూడా చేయకపోవడం ఏంటని, తనిఖీ చేయని షాపుల నుండి నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించి మోసపోతే బాధ్యత వహిస్తారా అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఉంటే ఎంత మాత్రం సహించబోమని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. సాయిల్ శాంపిల్స్ కు సంబంధించి 10252 కు గాను 3226 శాంపిల్స్ మాత్రమే తీశారని, ఇంకా 7026 శాంపిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు.. జూన్ 28 వ తేదీ లోపు పూర్తి కావలసి ఉండగా ఇంకా 70 శాతం పెండింగ్ ఉండటం ఏంటి అని అధికారులను ప్రశ్నించారు.. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచడంలో భాగంగా ముఖ్యంగా రాగి పంటకి మార్కెట్ బాగుంది. జిల్లాలో కార్డు దారులకు కర్ణాటక నుంచి రాగులు తెప్పించి ఇవ్వాల్సి వస్తోంది.. అలా కాకుండా కార్డు దారులకు పంపిణీ చేసే రాగులను మనమే పండించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి నిధులు కూడా ప్రభుత్వం వెంటనే అందిస్తోందని కలెక్టర్ తెలిపారు . జిల్లాలో రైతులను ప్రోత్సహించి కనీసం 1500 ఎకరాలలో సాగు చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షలో వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీఎంఐపీ పిడి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు,మత్స్య శాఖ అధికారి శ్యామల, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ షర్మిల, మార్క్ఫెడ్ మేనేజర్ రాజు, ఏ డి ఏ లు పాల్గొన్నారు.

## పత్తిపంటకు తప్పని ఎర్రతెగులు బెడద

**ఆదోని రూరల్,జూన్ 20,ప్రభాతవార్త :** వర్షాలు సకాలంలో రాకపోవడంతో బోరుబావులు కింద రైతన్నలు పత్తి పంటను సాగు చేశారు. రైతన్నలు పంటసాగు చేసిన పంటలకు ఆరంభంలోనే పత్తి పంటలకు ఎర్రతెగులు బెడద పట్టుకుంది. దీంతో చేసేదేం లేక రైతన్నలు తమ పంట పొలాలను కొందరు రైతులు దుక్కిదున్నారు. కొందరు మేకలు, పశువులకు వదిలేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని రైతన్నలు కోరుతున్నారు.

## తాగునీరు,పారిశుధ్యంపై మహిళలకు అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు క్రైం.జూన్ 20 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రతి ఒక్కరు అవగాహనను పెంపొందించుకోవాలని జల్ జీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ బి లక్ష్మినారయణ అన్నారు. జల్ జీవన్ మిషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రగతి మండల మహిళా సమాఖ్య భవనం నందు మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఐక్య సంఘ ప్రతినిధులకు ఏపీఎం అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిదిగా జిల్లా సమన్వయకర్త బి లక్ష్మి నారాయణ పాల్గోని వారికి అవగాహన కార్యక్రామని నిర్వహించారు. ముఖ్యంగా గ్రామాల నందు నీరు, పారిశుద్యంపై ప్రతిఒక్కరికి అవగహనను పెంపొందించాలని అంతేకాకుండా మనిషి ఆరోగ్య వ్యవస్థపై నీటికి ఉన్నటువంటి ముఖ్యపాత్రను వివరిస్తూ గ్రామాల్లో నీటి నాణ్యత పరీక్షలు చేయించడంలో భాగ్యస్వాములై మహిళలు, ప్రజలు ఆరోగ్యం కోరకు కృషి చేయాలన్నారు, అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా నీటి నాణ్యత పరీక్షలు చేయు విధానాన్ని ప్రయోగాత్మకంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, ప్రగతి మండల మహిళా సమాఖ్య కార్యదర్శి చాంద్‌బి, మధు, సిసిలు ఈరమ్మ, అరుణా,గంగాధరయ్య, గ్రామా ఐక్య సంఘ ప్రతినిధులు పాల్గోన్నారు.

## కెసిటిఆర్ టోర్నమెంట్ విజేతగా సంతెకూడ్లూరు సిఎస్‌కె టీం

**హొళగుంద,జూన్ 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామంలో ఈ నెల 3వ తేదీన గ్రామ అధిపతి ఆదర్శప్రాయుడు స్వర్గీయులు కెసి తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఈ సమయంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా నిర్వహించామని కెసి తిమ్మారెడ్డి తనయులు తెలిపారు. ఈ టోర్నీలో ఫైనల్ మ్యాచ్‌లో ఇంగళదహాల్ కెసిటిఆర్ టీం-సంతెకూడ్లూరు సియస్‌కె టీంలు తలపడ్డాయి. ఇందులో ఇంగళదహాల్ 10ఓవర్లకు 93పరుగులు చేయగా సిఎస్‌కె టీం 94పరుగులు చేసి విజయం సాధించింది. విజయం పొందిన జట్టుకు రూ.50వేలు,రన్నరప్‌కు రూ.25వేలు నగదును ట్రోఫీలను తిమ్మారెడ్డి వారసులు వీరభద్రారెడ్డి,ఎంపిటిసి మల్లికార్జున,సర్పంచ్ భర్త వెంకటరామిరెడ్డి,గ్రామపెద్దలు రంగారెడ్డి,రాజారెడ్డిల చేతుల మీదుగా అందచేశారు. సిఎస్‌కె టీం కెప్టెన్ క్రీడాస్ఫూర్తిని అందరు మెచ్చుకున్నారు. ఫైనల్ కావడంతో ఆటగాళ్లకు, ప్రేక్షకులకు మజ్జిగను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఎంపిటిసి మల్లికార్జున, అసేని, యంకప్ప,తిమ్మప్ప, కిట్టి,బోడి,మాస,అజిత్,రాజు,శేఖర్,హనుమంతు,కెసిటిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ

**ఆదోని రూరల్,జూన్ 20,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ లక్ష్మి శ్రీనివాస ఫర్టిలైజర్ దుకాణం నందు వ్యవసాయాధికారి అశోక్‌కుమార్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణంలో రిజిస్టర్లు సరిగా లేనందున మరియు ఫారండి సమర్పించినందున 1861పత్తి విత్తన ప్యాకెట్లను రూ.15,87,433లు విలువ గల పత్తి విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. అలాగే శ్రీ మాల మల్లేశ్వర విత్తన దుకాణం నందు 433పత్తి విత్తన ప్యాకెట్లను రూ.3,69,349లు విలువ కలిగిన పత్తి విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేశారు.

## వార్త 27వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన జనసేన ఇంచార్జ్ మల్లప్పన్న



**ఆదోని,జూన్ 20,ప్రభాతవార్త :** వార్త 27వ వార్షికోత్సవ సంచికను ఆదోని జనసేన ఇంచార్జ్ నాయకర్ మల్లప్పన్న మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తూ సరికొత్త సంచలనాల కథనాలతో పాఠకులు,ప్రజల మన్ననలు పొందుతూ 27వ వసంతంలోకి అడుగిడిన వార్త పత్రికకు,వార్త కుటుంబ పాత్రికేయులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ని పత్రికలు ఉన్నా వార్త పత్రిక ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్‌సి ఇంచార్జ్ రమేష్‌రెడ్డి బల్లారప్ప,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కోర్సుల్లో సింగిల్ మేజర్ విధానంపై అవగాహన సదస్సులు

**కర్నూలు విద్య, జూన్ 20, ప్రభాతవార్త:** నూతన విద్యావిధనంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిగ్రీ కోర్సుల్లో సింగిల్ మేజర్ విధానాన్ని గురించి ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు రాయలసీమ యూనివర్సిటి డీన్ అఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎన్‌టికె నాయక్ తెలిపారు. ఉన్నత విద్యను మరింత ఫలప్రదంగా అందించడంలో భాగంగా ఈ సదస్సులు నిర్వహించమని వర్సిటి వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎ ఆనందరావు అదేశాల మేరకు ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు, ఆదోని, నంద్యాల, డోన్ నగరాల్లో అవగాహన సదస్సులు జరుగుతాయన్నారు. ఈనెల 22న డోన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,24న కర్నూలు సెయింట్ జోసఫ్ కళాశాల, ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,డోన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆచార్య నాయక్ తెలిపారు. వర్సిటికి అనుబంధంగా ఉన్న డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఈ విషయమై వర్తమానం పంపామని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులందరు తప్పనిసరిగా ఈ సదస్సులకు హాజరుకావాలన్నారు. జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడ ఈసదస్సులకు హాజరై తమ విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాలని ఆయన సూచించారు. ఈసదస్సులో వర్సిటి వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆనందరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొంటారన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు

**మహానంది, జూన్ 20, ప్రభాతవార్త:** మహానంది మండల పరిధిలో పేకాట అడుతున్న 10 మందిని అరెస్టు చేసినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు అకస్మికంగా దాడులు నిర్వహించి పేకాట అడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి రూ.10,900 నగదు, ఒక కారు, ఆటో, మూడు మోటార్ బైక్‌లు, 5 సెల్‌ఫోన్లను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నాటుసారా బట్టీలపై పోలీసుల దాడులు

**వెల్దుర్తి,జూన్20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యల్.బండ తాండాలోని నాటుసారా స్థావరాలపై వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో సిబ్బందితో పాటు ఎస్సై స్వయంగా నాటుసారా బట్టీలను,డ్రమ్ములను పగులగొట్టారు.దాదాపు 500 లీటర్ల నాటుసారా బెల్లం ఊటను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటికే పలు గ్రామాల్లో సెబ్,పోలీస్‌లు సంయుక్తంగా దాడులు చేసి నాటుసారా విక్రేతలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.మీ గ్రామాల్లో ఇలాంటి స్థావరాలు,నాటుసారా అంగళ్లు ఉన్న తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు.

## మట్కా కేసులో ముగ్గురి అరెస్టు

**–మట్కా చీటీలు,30లీటర్ల నాటుసారా స్వాధీనం**

**వెల్దుర్తి,జూన్20,ప్రభాతవార్త :** మట్కా కేసులో వెల్దుర్తి పట్టణానికి చెందిన పరమేష్,అయ్యస్వామి,జంబన్నలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.వీరి వద్ద నుంచి మట్కా చీటీలను,30లీటర్ల నాటుసారాను సీజ్ చేసి డోన్ కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామన్నారు.మేజిస్ట్రేట్ వారికి14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.ఎవరైనా మట్కా ఆడిన,వ్రాసిన కఠిన చర్యలు తప్పవన్నారు.

## భూ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

**కోడుమూరు,జూన్ 20, ప్రభాతవార్త :**

కోడుమూరు మండలంలో కొనసాగుతున్న భూ సర్వేను మంగళవారం కర్నూలు ఆర్డీవో హరిక్రిష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి రెవెన్యూ అధికారులతో కొంత సేపు మాట్లాడారు. మండలంలో ఇంత వరకు ఎంత వరకు భూ సర్వే పనులను చేపట్టారని అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఓటర్ల నమోదు కార్యక్రమంపై స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు జయ్యన్న, రామాంజినేయులు,విఆర్వోలు ఎల్లప్ప,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**మంత్రాలయం,జూన్ 20,ప్రభాతవార్త:** జూలై 3,4,5వ తారీఖులలో మంత్రాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే విద్య,వైజ్ఞానిక,రాజకీయ,సైద్ధాంతిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు పిలుపునిచ్చారు.మంగళవారం మంత్రాలయంలో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు.ఇంటర్ విధ్యార్థులకు ఉచితంగా ఇవ్వాలిసిన పాఠ్యపుస్తకాలు విద్యార్థులే కొనుగోలు చేయాలని చెప్పడం దారుణమన్నారు.విద్యారంగంలో వస్తున్న సమూల మార్పులపై చర్చించేందుకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజయేంద్ర, షాబిర్‌భాషా, థామస్,రంగస్వామి,దస్తగిరి.జాన్,రాము,ఇమ్మానుయేలు,అశోక్,స్టీఫెన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**నందికొట్కూరు,జూన్ 20,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరులో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి గృహంలో కేక్ కట్‌చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, పెద్ద నాగలక్ష్మయ్య, కురువ శ్రీనువాసులు, జె.తిమ్మారెడ్డి, విష్ణువర్ధనరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ ఇండియా సంఘం రాయలసీమ అధ్యక్ష మండలం శంకుస్థాపన

**– సిఎస్‌ఐ రాయలసీమ అధ్యక్ష మండల పీఠాధిపతులు ఐజయ్ వరప్రసాద్**

**ఆలూరు,జూన్ 20,ప్రభాతవార్త :** ఆలూరు మొలగవల్లి కొట్టాలలో రాయలసీమ పీఠాధిపతులు మాట్లాడుతూ ఈ అక్రమాన్ని కొందరు ఆక్రమించుకున్నారు ఎవరు ఆపలేరు ఇది దేవుని పేరు మీద ఉండేది అదే గ్రామానికి చెందిన వారు కొందరు ఆక్రమించుకున్నారు కానీ ఈ సిఎస్‌ఐ సంఘం ఒక సెంటు కూడా వదిలే ప్రసక్తే లేదని సిఎస్‌ఐ రాయలసీమ అధ్యక్ష మండల పీఠాధిపతులు ఐజయ్ వరప్రసాద్ అన్నారు. ఈ భవనాన్ని లండన్ దేశస్తులు ముందుగా స్కూల్‌కి అలాగే చర్చికి ఏర్పాటు చేశారన్నారు. అలాగే గ్రామప్రజలు భారీఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్,పోలీస్ శాఖ,గ్రామప్రజల,పాస్టర్ల,గ్రామ సర్పంచ్,సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## వాలంటరీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**ఆదోని రూరల్,జూన్ 20,ప్రభాతవార్త :** మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటరీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ గీతవాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కారణముల చేత ఖాళీ ఏర్పడిన వాలంటరీల స్థానాల్లో కొత్త వారిని నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ కర్నూలు వారు ఆదేశించడం జరిగిందన్నారు. మండలంలోని చిన్నహరివాణం బిసి-1(పురుషులు),బసాపురం బిసి-1(పురుషులు),బసరకోడు ఓసి-1(పురుషులు),దొడ్డనగేరి బిసి-1(మహిళ),మండగిరి-2 బిసి-1(మహిళ)లలో మొత్తం 5వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు హెచ్‌టిటిపి://20.204.146.16/ఏపివిఓఎల్‌యుఎన్‌టిఈఈఆర్20/లాగిన్ నందు మీసేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని 23-02-2022నాటికి 18సం॥ల పైన 35సం॥ల లోపు ఉండాలన్నారు. పై తెలిపిన గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులు మాత్రమే నమోదు చేయవలెనని తెలిపారు.

## లోన్‌యాప్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హాలహర్వి,జూన్ 20,ప్రభాతవార్త :** లోన్ యాప్ పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఇంద్రుడు,హెడ్ కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లోన్ యాప్‌పై గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల సదరు వ్యక్తుల సమాచారం మొత్తం యాప్ నిర్వాహకులకు తెలిసిపోతుందన్నారు. అధిక వడ్డీలు వసూలు చేయడం,ఈఎంఐలు చెల్లించలేదని వేధింపులకు గురిచేయడం జరుగుతుందన్నారు. కావున గ్రామాల్లో మహిళా పోలీసులు ప్రతిఒక్కరికి లోన్‌యాప్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎవరైనా లోన్‌యాప్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిస్తే వారి వివరాలను సేకరించి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అలాగే గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలన్నారు. కర్ణాటక మద్యం,నాటుసారా ఎవరైనా విక్రయిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. పెండింగ్ ఈ-చలానా మండలంలో దాదాపు 50శాతం పూర్తయిందని తెలిపారు. వాహనదారులతో పెండింగ్ ఈ-చలానాపై అవగాహన కల్పించి చలానా కట్టించిన మహిళా పోలీసులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గోవర్ధన్,అశోక్,అయ్యస్వామి,జీఎం ఎస్‌కెలు అచ్చమ్మ,శ్రీదేవి,శాంతి, రాజ్యలక్ష్మి,సరస్వతి తదితరులున్నారు.

## పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులు అంగన్‌వాడి కేంద్రాలు

**– ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగలక్ష్మి**

**చిలకలడోణ(మంత్రాలయం),జూన్ 20,ప్రభాతవార్త:** పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులు అంగన్‌వాడి కేంద్రాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి అన్నారు.మంగళవారం వారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు జనబాగీదారి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వీధులగుండా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు 0-3 సం.ల తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలలో చేర్పిస్తే చిన్న వయసు నుండే అభివృద్ధి చెందుతారని తెలిపారు.ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు.పిల్లలకు అంగన్‌వాడి విద్య,ఇంగ్లీష్,తెలుగు,లెక్కలపై అవగాహన కల్పిస్తామన్నారు.అదేవిధంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లుర్లు ఫాతిమా, రజియా,శ్యామల,ఇందిర,స్కూలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగలు విత్తనశుద్ధి తప్పనిసరి

**మద్దికెర,జూన్ 20,ప్రభాతవార్త :** వేరుశనగ రైతులు తప్పనిసరిగా ఒక కేజీ విత్తనానికి ఈమీదాక్లోఫిడ్ 17శాతం శుద్ధి చేసుకోవాలని దీనివలన రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చునని వ్యవసాయ అధికారి రవి తెలిపారు. అలాగే వేరుపురుగు ఎక్కువగా ఉన్నచోట క్లోరిఫైర్ పాస్ కలపాలన్నారు. భూమి ద్వారా వచ్చే తెగులును అరికట్టడానికి వ్యవసాయానికి సంబంధించిన ఇతర విషయాలన్నిటిని ఆర్‌బికె అధికారుల ద్వారా సమాచారం తెలుసుకుని పంట వేయాలని తెలిపారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్20,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం,గంధోధకం,పుష్పోదకం,శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## జర్నలిస్టులపై దాడి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం..

**– టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి**

**తుగ్గలి,జూన్ 20,ప్రభాతవార్త :** జర్నలిస్టు ఎప్పుడు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై దృష్టి పెడతాడని ఇది ఒక విలేకరిగా వారి భాద్యత సమాజంలో జరిగే అవినీతి,అక్రమాలపై రాస్తున్న కథనాలు జీర్ణించుకోలేని పాలకులు భౌతిక దాడికి దిగడం ముమ్మాటికి అది సమాజంపై దాడేనని ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడుతున్న జర్నలిస్టులపై దాడులు భద్రతా వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నాయి. ఈ నేపథ్యంలో పత్తికొండ పరిధిలోని హోసూరు గ్రామంలో న్యూస్ కవరేజ్‌కి వెళ్లిన విలేకరి రాజేష్‌పై హోసూరు గ్రామంలోని వైసిపి నాయకులు ఆయనను దుర్భాషలాడి అతనిపై దాడికి తెగబడడం దుర్మార్గమని,దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరిలు డిమాండ్ చేశారు. ఈ సంద్బంగా వారు మాట్లాడుతూ వాస్తవాలను వార్తలుగా రాస్తే అది జీర్ణించుకోలేని పాలక వర్గాలు మానవత్వం మరచి జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. వైసిపి పాలనలో అవినీతి,అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. వీటి నుండి ప్రజలను చైతన్యం చేసేందుకు విలేకర్లు నిజాన్ని నిర్భయంగా వార్తలు రాస్తే దాడులు చేస్తారా..? అని వారు ప్రశ్నించారు. వైసిపి పాలనలో జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. పత్తికొండ జర్నలిస్టు రాజేష్‌పై దాడికి పాల్పడిన వైసిపి నాయకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టులపై ఎలాంటి దాడులు పునరావృతం కాకుండ కట్టడి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు తమ తీరును మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని నిరసన

**ఆదోని రూరల్,జూన్ 20,ప్రభాతవార్త :** పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు పాండవగల్ గ్రామంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ ఒక్కో ఇంటికి కనీసం రూ.200ల నుండి రూ.500లు వరకు కరెంటు బిల్లు వచ్చిందని ఇదే విధానాన్ని కనుక రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తే వచ్చే నెలలో కరెంటు బిల్లులు కట్టేది లేదన్నారు. కరెంటు చార్జీల భారాలకు వ్యతిరేకంగా నిర్వహించే పోరాటంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సిపిఎం శాఖ కార్యదర్శి పాండురంగ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష షెడ్యూల్ ఖరారు

**మద్దికెర,జూన్ 20,ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో సచివాలయ పరిధిలో నిర్వహించు జగనన్న సురక్ష షెడ్యూలును మంగళవారం మండల ఎంపిడిఓ నరసింహమూర్తి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి జూలై నెలలో 1న బసినేపల్లి,4న బురుజుల,6న అగ్రహారం, 11న హంప,13న పెరవలి,18,20,25,27వ తేదీల్లో మండల కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

## విత్తన విక్రయ కేంద్రాల్లో అధికారుల ముమ్మర తనిఖీలు



**మిడుతూరు, జూన్20, ప్రభాతవార్త ;** మిడుతూరు మండలంలోని విత్తన విక్రయ కేంద్రాల్లో మంగళశారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి ఎం.పీరు నాయక్, మండల రెవెన్యూ అధికారి ఎస్.ప్రకాష్‌బాబు, ఎస్ఐ మారుతిశంకర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. అలాగే కిసాన్ అగ్రిమాల్ వారికి పత్తి, మొక్కజొన్న విత్తనాలకు సంబంధించి రూ.4,94,492 విలువైన విత్తనాలు నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని ఏ డీలర్ కూడా నకిలీ విత్తనాలు , బయటి వ్యక్తులు ఎవరైనా లూజు విత్తనాలను అమ్మినా అలాంటి వారిపై సీడ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సబ్ కలెక్టర్

- విధులకు గైర్హాజరైన సిబ్బందిపై సబ్ కలెక్టర్ ఆగ్రహం



**ఆదోని రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :** ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో ఉన్న వార్డులను పరిసరాలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. హాస్పిటల్‌కి వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. రిసెప్షన్‌లో ఉన్న హాజరు పట్టికను తనిఖీ చేసి హాస్పిటల్‌లో ఉన్న శౌచాలయాలు వాటి యొక్క పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హాజరు పట్టికలో ఉన్న డ్యూటీ డాక్టర్లు విధులకు గైర్హాజరైన సిబ్బందిపై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు గైర్హాజరైన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం జరిగిందన్నారు. ఈయన వెంట పలువురు వున్నారు.

## సచివాలయం తనిఖీ




**చాగలమర్రి, జూన్20, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దబోధనం సచివాలయాన్ని ఎంపిడివో మహమ్మద్ దౌలా మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి సమయపాలన పాటించాలని సచివాలయాలకు వచ్చే వారితో సభ్యతగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబియా, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**మంత్రాలయం, జూన్ 20, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూగూరు క్రాస్‌వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కోసిగి మండలం చిన్న భూంపల్లి గ్రామానికి చెందిన మాధవరం నరసింహులు అనేవ్యక్తి స్కూటర్‌పై కర్ణాటక మద్యం తీసుకువస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో దాడిచేసి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ వ్యక్తివద్ద నుండి సుమారు రూ.80,000 విలువచేసే 768 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్కూటర్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరివెంట ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి కానిస్టేబుల్ దశరథరాముడు తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యం



**కర్నూలు రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని కోడుమూరు అసెంబ్లీ కన్వినర్ సద్దల మధుకిషోర్, గూడూరు రూరల్ మండల అధ్యక్షుడు బట్టు రాజశేఖర్, గూడూరు అర్బన్ మండల ఎస్‌సి మోర్చ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్‌లు అన్నారు. భారతీయ జనతా పార్టీ 9సం॥ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కోడుమూరు నియోజకవర్గం కర్నూలు రూరల్ మండలం పసుపుల గ్రామ ప్రజలకు తెలియజేశారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ ప్రజాక్షేమం కొరకు ఆయుష్మాన్ హెల్త్ కార్డు ఇస్తున్న విషయాన్ని ప్రజలకు తెలిపారు. ఆయుష్మాన్ కార్డు లేని వారికి ఆయుష్మాన్ హెల్త్ కార్డు చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ ప్రజల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రధాని మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని 2024ఎన్నికల్లో కూడా నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల కార్యదర్శి రామచంద్రనాయుడు, గూడూరు రూరల్ యువమోర్చ నాయకుడు మహేష్ తదితరులున్నారు.

# మీ ఆశీర్వాదం కావాలి తల్లీ..పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ..!



**తుగ్గలి, జూన్ 20, ప్రభాతవార్త :** గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశారు..నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.లక్షకుపైగా లబ్ధి చేకూరిందని..వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గడప గడపకు సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రిని గతంలో ఎక్కడైనా చూశారా తల్లీ..అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీ ఆశీర్వాదం కావాలి తల్లీ..అంటూ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రతి గడపకు అడిగారు. మంగళవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఆ గ్రామ వైసిపి నాయకులు నాగభూషణంరెడ్డి, సర్పంచ్ మునింద్ర, ఎంపిటిసి లక్ష్మీదేవి, వైసిపి నాయకులు కోటిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్‌రెడ్డితో పాటు మరింతమంది నాయకులు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలతో ఇంటింటికి వెళ్లి అవ్వ బాగున్నారా..అక్క బాగున్నారా..అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వైసిపి ప్రభుత్వంలో పొందిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి వచ్చానని..ప్రతి ఇంటికి వెళ్లి మిమ్మల్ని కలిసి రావాలంటూ జగనన్న చెప్పారంటూ ఎమ్మెల్యే తెలుపగా మహిళలు ఆనందపడ్డారు. స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతు, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, రామలింగయ్య పల్లి రంగనాథ్‌రెడ్డి, రామకొండ సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లింగయ్య, జొన్నగిరి గుంత రఘు, రవి, గిరిగెట్ల విష్ణు, భీమా నాయక్, సోమశేఖర్‌రెడ్డి, దివాకర్, సుధాకర్ తదితరులున్నారు.

## అవినీతి, అక్రమాలు, భూ దందాలు, స్కామ్‌లపై ఉక్కుపాదం మోపిన కలెక్టరు



**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఏర్పడిన అనంతరం భౌగోళికంగా 7 నియోజకవర్గాలు 29 మండలాలతో జిల్లా నూతనంగా ఏర్పడినప్పటి నుంచి ఏడాదిన్నరగా జిల్లా కలెక్టరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డా.మనజీర్ జిలాని సమూన్ అవినీతి, అక్రమాలు, భూ దందాలు, స్కామ్‌లపై ఉక్కుపాదం మోపడంతో కొంతవరకు నియంత్రణ అయినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలు అమలు చేస్తు రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి ఇచ్చిన సూచనలు సలహాలను పాటిస్తు సంక్షేమ పథకాల అమలుతీరులో అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు సమస్యలను గుర్తించి దాని లోతులోకి వెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తు అధికారులను పురమాయిస్తున్నారు. చెంచుగూడెంలలో తాగునీటి వసతి, అధార్‌కార్డు, రేషన్‌కార్డుల విషయంలో ప్రత్యేక చొరవ కలెక్టరు తీసుకోవడంతో గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన తాండాలను సైతం అకస్మికంగా తనిఖీలు చేసిన సందర్బాలున్నాయి. గత ఏడాది కల్తీఎరువులు, నకిలీ విత్తనాలతో అన్నదాతలు అర్ధిక ఇబ్బందులు ఎదుర్కొని ఆత్మహత్యయత్నాలు కూడ చేసుకున్న సందర్భాలున్నాయి. దీనిపై స్పందిచిన జిల్లా కలెక్టరు ఈఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే దుకాణాలపై ఎరువులు, విత్తనాల దుకాణాలపై అకస్మిక దాడులు చేశారు. ఈదాడుల్లో ఒకదుకాణంపై దాడిచేయగా మిగిలిన దుకాణాలు అన్ని అప్పటికప్పుడు మూసివేయడంతో ఇందులో ఏదోమతలబు ఉందని భావించి వ్యవసాయ అధికారులపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవడంతో రైతులు సంతోషం వక్తపరుస్తున్నారు. వ్యవసాయశాఖను మత్తు వదిలించారు. దీంతో వ్యవసాయశాఖ సిబ్బంది అధికారులు అప్రమత్తమయి నేటికి దాడులు చేస్తుండడం అనేక నకిలీ విత్తనాలను ఎరువులను అధికారులు సీజ్ చేసిన సందర్భాలున్నాయి. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా కలెక్టరు నిక్కచ్చిగా వ్యవహారించడం విశేషం. అవినీతి అధికారులకు సింహస్వప్నంగా మారిన కలెక్టరు అనేక సంస్కరణలు చేపట్టడం ప్రారంభించారు. కొంతమంది రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేసిన సంఘటనలున్నాయి. స్పందనలో గతంలో లాగ కాకుండా ఓ ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ప్రతిసమస్యను అధికారుల నుంచే అర్జీ రప్పించి దానికి ఒక శాశ్వత పరిష్కారాన్నిచూపేందుకు నూతన ఒరవడిని సృష్టించడం విశేషం. ప్రతిరోజు దినపత్రికలైన "వార్త"తో పాటు మిగిలిన పత్రికల్లో వచ్చే వ్యతిరేక కథనాలపై ప్రత్యేక దృష్టిపెట్టి నిజ నిజాలను నిర్ధారించి వాటికి ఖండన ఇవ్వాలని అధికారులను పురమాయించడం ఆయన ప్రత్యేక శైలికి నిదర్శనంగా నిలుస్తుంది. రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లానుల ర్యాంకింగ్‌లో ముందంజలో నిలుపడం, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మంచిపేరు తేవడంలో ఆయన కృషి అమోఘం. నంద్యాల పట్టణంలో చెరువుకట్టను మరో ట్యాంక్‌బండ్‌గా రూపొందించడంలోను, పట్టణాన్ని అధునీక లైట్లతో విద్యుత్ కాంతులతో సుందరీకణ పనులు చేపట్టడం నాడు నేడు పనులతో అకస్మిక తనిఖీలు, వైద్య, విద్యకు ప్రాధాన్యత ఇస్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గత ఏడాది పదవతరగతి పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడినవారిపై ఉక్కుపాదం మోపడంతో ఈఏడాది పదవతరగతి, ఇంటర్ పరీక్షలు సాఫీగా జరిగేందుకు అధికారులను అప్రమత్తం చేశారు.

### జగనన్నకు చెబుదాం ఫిర్యాదుల పట్ల

## నిర్లక్ష్యం వహించవద్దు




**నంద్యాల క్రైం, జూన్ 20, ప్రభాతవార్త:** పోలీస్‌స్పందన జగనన్నకు చెబుదాం సంబంధించిన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని చట్టపరిధిలో సమగ్ర విచారణ జరపాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో ఆయన వర్చువల్ విధానం ద్వారా నేర సమీక్ష సమావేశం అడిషనల్ ఎస్పీ జి వెంకటరామముడు ఎస్‌బి డిఎస్పీ జెవి సంతోష్‌తో కలిసి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి జవాబుదారిగా ఉండాలన్నారు. అర్జీలు సంతృప్తి చెందేస్థాయిలో నిర్ణిత గడువులోపల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని అదేశించారు. పోలీస్‌స్టేషన్ వారిగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను తెలుసుకున్నారు. తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరాతీశారు. విఐ కేసులు తగ్గుదలతో పాటు హత్యలు, హత్యాయత్నాలు క్రైం అగెనెస్టు, ఉమెన్‌గర్ల్సు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు సాంకేతిక పరిజ్ఞానంతో త్వరగా కనుకోనేలా చేయాలని అదేశించారు. నేరస్థులకు తగిన సాక్ష్యాధారాలతో శిక్షపడేలా చూడాలన్నారు. అదృశ్యం కేసులపై అలసత్వం చూపరాదన్నారు. జాతీయ రహదారులపై వాహనాలు తనిఖీ చేయాలని అదేశించారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారంతో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపోలీస్ అధికారి బాధ్యతగా పనిచేయాలని అదేశించారు. ఈసమావేశంలో సిఐలు జయరాముడు, ఎస్ఐ ఆశోక్‌లు పాల్గొన్నారు.

## అన్నదాత కుటుంబాలకు ఆర్థిక భరోసా

- ఆగమైన బ్రతుకులకు ధీమానిస్తున్న వైసిపి సర్కార్
- భాదిత కుటుంబాలకు రూ.7లక్షలు చొప్పున పరిహారం
- ముఖ్యమంత్రి జగనన్నకు కృతజ్ఞతలు



**తుగ్గలి, జూన్ 20, ప్రభాతవార్త :** ఆత్మహత్య చేసుకున్న అన్నదాత కుటుంబాలకు వైసిపి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆగమైన బ్రతుకులకు వైఎస్సార్ భీమా పథకం ద్వారా ఆర్థిక భరోసానిస్తూ జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ రైతుభరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పత్తికొండ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆత్మహత్య చేసుకున్న అన్నదాతలు మారెళ్ల గ్రామానికి చెందిన బోయ తలారి సుంకన్న, రామలింగయ్య పల్లె అంగడి ఈశ్వరయ్యల కుటుంబసభ్యులు తలారి కళావతి, అంగడి లక్ష్మీదేవిలకు వైఎస్సార్ భీమా పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.7లక్షలు చొప్పున రూ.14లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటి పెద్దను కోల్పోయి రోడ్డులో పడ్డ కనీసం సాయం అందేదీ కాదన్నారు. గత ప్రభుత్వానికి రైతులంటే చిన్నచూపు ఆరుకాలం శ్రమించి అన్నదాతకు కనీసం ప్రోత్సాహం ఉండేది కాదన్నారు. అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నా లేదంటే ఏదైనా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఆ కుటుంబాలకు ఎలాంటి భరోసా అందేది కాదన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం జగనన్న నేతృత్వంలో ఇంటి పెద్దదిక్కైన రైతు అప్పుల భాదతో ఆత్మహత్యతో మరణిస్తే ఆ కుటుంబం అనాధ కాకూడదని ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగనన్న తెచ్చిన వైఎస్సార్ భీమా కొండంత అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతు, రామలింగయ్య, పల్లె రంగనాథ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, నాగిరెడ్డి, మారెళ్ల సుధాకర్‌రెడ్డి, లింగన్న, ఎంపిఈఓ అజారుద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళా హత్య కేసులో ముద్దాయి అరెస్టు



**నందికొట్కూరు, జూన్ 50, ప్రభాతవార్త:** పట్టణంలోని మారుతినగర్ వివాహిత రాములమ్మ హత్య కేసులో ముద్దాయినీ అరెస్టు చేసినట్లుగా ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్తానిక పోలీసు స్టేషన్‌లో డియస్పీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు పగిడ్యాల గుర్రం రాములమ్మ తన భర్తతో 8 ఏళ్ళ క్రితం విడిపోయి పట్టణంలోని నవ్యకళ అనే బట్టల దుకాణంలో పనిచేస్తు మారుతినగర్‌లో తన తల్లిదండ్రులతో కలిసి జీవనం చేస్తున్నదని అయితే గత ఏడాది కాలం నుండి మారుతినగర్‌లోని మాదవరం వేంకటేశ్వర్లుతో అక్రమ సంభంధం ఏర్పరుచుకుందని, అయితే ఇటీవలే రాములమ్మ మాదవరం వేంకటేశ్వర్లును దూరం పెట్టడంతో అతనికి ఆమెపై అనుమానం వచ్చి కక్ష పెరిగిందన్నారు. దీనిని మనసులో పెట్టుకొని ఆమె మట్టుపెట్టేందుకు ప్రయత్నాలు చేయడం మోదలు పెట్టాడని, ఈ నెల 15న ఇంటిలో రాములమ్మ ఒంటరిగా ఉందని తెలుసుకొని ఆమెను చంపేందుకు కూరగాయలు కోసే పదునైన కత్తిని తన అడ్డపంచలో దాచుకొని ఇంటికి వెళ్ళి నీవు ఎవరితో మాట్లాడకూడదు, షాపులో పని మానివేయాలని హెచ్చరించడంతో ఆమె నీవెవరు నాకు చెప్పడానికి నా భర్తనే వదిలిపెట్టానని చెప్పడంతో వేంకటేశ్వర్లు వెంటనే కోపంతో కత్తితో ఆమె గొంతు కోయడంతో అక్కడికక్కడే మృతి చెందిందని దీనిపై కేసు నమోదు అయిందన్నారు. అప్పటి నుండి నిందుతుని కోసం గాలిస్తుండగా మంగళవారం ముద్దాయి అయిన మాధవరం వేంకటేశ్వర్లు టౌన్ బయట మార్కెట్‌యార్డు వద్ద ఉన్నట్లుగా రాబడిన సమాచారం మేరకు పట్టణ సి.ఐ.విజయబాస్కర్ తన సిబ్బందితో వెళ్ళి అతనిని చుట్టుముట్టి పట్టుకొని పంచాయితీదారుల సమక్షంలో అరెస్టు చేసి రెండు తులాల బంగారు గొలుసు, నేరానికి వాడిన కత్తి, రక్త మరకల దుస్తులను పంచాయితీ దారుల సమక్షంలో సిఐ స్వాధీనం చేసుకున్నట్లుగా డిఎస్పీ తెలిపారు ఈ సమావేశంలో సి.ఐ.విజయబాస్కర్, ఎస్సై ఎన్.వి.రమణ పాల్గొన్నారు.

# పట్టపగులే పొట్టేళ్లు చోరీ

- ఏ కోడురు వద్ద బైక్‌పై గొర్రె ఛోరీ
- వారం రోజుల వ్యవధిలో 30 పొట్టేళ్ల వరకు మాయం
- భయాందోళనలకు గురవుతున్న జీవాల యజమానులు

**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలంతో పాటు పలు మండలాల్లో కూడ పలు గ్రామాల్లో వారం రోజుల వ్యవధిలో 30 పొట్టేళ్ల వరకు అగంతకులు అపహారించుకొని వెళ్లారు. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో జీవాలు చోరీకి గురవుతున్నాయి. ఏ కోడూరు వద్ద పట్టపగలే చోరీ జరగగా యర్రగుంట్ల, బండిఆత్మకూరు, సింగవరం తదితర గ్రామాల్లో రాత్రిపూట పొట్టేళ్ళ మందపై అగంతకులు దాడిచేసి ఎత్తుకెళ్తున్నారు. దీంతో యజమానులు తమ మందలను ఏవిధంగా కాపాడుకోవాలో తెలియక అందోళనకు గురవుతున్నారు. బండిఆత్మకూరులో ప్రసాద్ అనే వ్యక్తి తన ఇంటివద్ద పొట్టేళ్ళను కట్టివేసి పడుకున్నారు. సమీపంలోనే మంచాన్ని వేసుకొని నిద్రించారు. గత రెండురోజుల క్రితం అగంతకులు వచ్చి సుమారు రూ.30 వేలు విలువచేసే రెండు జీవాలను అపహారించారు. రాత్రి అలికిరి రావడంతో ప్రసాద్ నిద్రలేచారు. బైక్‌పై పొట్టేళ్ళను తీసుకెళ్తన్నట్లు కొంతదూరం నుంచి గమనించారు. వెంటనే ప్రసాద్ తన బైక్‌పై వారిని వెంబడించినప్పటికి ఫలితం లేదు. దీంతో ప్రసాద్ తరువాత రోజు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదుచేశారు. అయినప్పటికి పోలీసులు కేసు నమోదు చేయలేదు. మంగళవారం ఏ కోడూరు వద్ద పట్టపగలే ఒక గొర్రెను అగంతకులు అపహరించారు. శిరివెళ్ళ మండలం గుండంపాడుకు చెందిన ఓ వ్యక్తి పొట్టేళ్ళ మందను ఏ కోడూరు సమీపంలో మేపుకుంటున్నారు. పట్టపగలే నలుగురు వ్యక్తులు రెండు బైకులపై వచ్చారు. ఒక గొర్రెను బైక్‌మీదు దోచుకొని వేగంగా వెళ్లారు. దీంతో సంబంధిత రైతు తన స్నేహితుడు ఏ కోడూరు గ్రామానికిచెందిన శ్రీనివాసులు అనే వ్యక్తికి ఫోన్ ద్వారా అగంతకులను అటకాయించాలని చెప్పారు. దీంతో శ్రీనివాసులు వారిని ఏ కోడూరు సమీపంలో అడ్డుకునే ప్రయత్నం చేయగా పక్కకు నెట్టివేసి పారిపోయారు. అంతేకాక వారం రోజుల క్రితం యర్రగుంట్ల, సింగవరం, నారాయణాపురం, పెద్దదేవులాపురం గ్రామాల్లో గొర్రెలమందలపై రాత్రిపూట అగంతకులు దాడిచేసి సుమారు 30 జీవాలను ఇదేవిధంగా తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. దీనిపై పోలీస్‌శాఖ గస్తీ ఏర్పాటు చేసి చోరీలకు గురికాకుండా చూడాలని గొర్రెల యజమానులు కోరుతున్నారు.

## పార్టీ బలోపేతానికి సైద్ధాంతికంగా కృషి చేయాలి



**పత్తికొండ, జూన్ 20, ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ బలోపేతానికి సైద్ధాంతికంగా కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని గోపాల్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో సిపిఐ జిల్లా స్థాయి సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రారంభించారు. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు పి భీమలింగప్ప పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, పెరిగిన ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9ఏళ్లు అయినా చేసిందేమీ లేదన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ భక్తులకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఏపికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అంశాలను సాధించడంలో సిఎం జగన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 2024 లో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్‌ను ఇంటికి సాగనంపుదామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య జిల్లా సహాయ కార్యదర్శులు మునెప్ప, ఎస్ఎన్ రసూల్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, డి రాజాసాహెబ్, జి రంగన్న, జగన్నాథం, రామకృష్ణారెడ్డి, మద్దిలేటిశెట్టి, కారుమంచి, చంద్రశేఖర్, శ్రీరాములుగౌడ్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, తిమ్మయ్య, కృష్ణయ్య, సుల్తాన్, శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాముడు, నాగరాజు తదితరులున్నారు.

## యల్.నగరంలో విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి



**వెల్దుర్తి, జూన్20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యల్.నగరం గ్రామంలో వడ్డె జగదీష్ (22) అనే యువకుడు విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు అతను తన ఇంట్లో బల్బును మార్చే సమయంలో విద్యుత్ షాక్ తగలి స్పహా కొల్పోయాడు. గమనించిన కుటుంబసభ్యులు అతన్ని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే చనిపోయనట్లు తెలిపారు.


## ప్రతిభను వెలికితీసే సామార్థ్యం అందరిలో కొందరికే సాధ్యం

–చైనాలో జరిగే షటిల్ టోర్నమెంట్‌కు నంద్యాల విద్యార్థిని ఎంపిక



**నంద్యాల విద్య, జూన్ 20, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యూనివర్సిటి షటిల్ టోర్నమెంట్‌కు రాయలసీమ యూనివర్శిటి తరుపున నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని అకాంక్ష ఎంపికయినట్లు యూనివర్శిటి ఫిజికల్ డైరెక్టరు కిశోర్ తెలిపారు. మంగళవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ జూలై 28 నుంచి ఆగష్టు 8 వరకు చైనా దేశంలో నిర్వహించే ఈ షటిల్‌టోర్నమెంట్ భారతదేశం తరుపున అకాంక్ష అడుతున్నట్లు యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ఆనందరావు అభినందిచారు. ఈసందర్భంగా రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి డైరెక్టరు హేమంతరెడ్డిలు మాట్లాడారు. తమ కళాశాల విద్యార్థిని మంచి ప్రతిభతో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేలాగ ప్రయత్నం చేస్తుందని వీరిని ఎంకరేజ్ చేయాలని తెలిపారు. ఈ అకాంక్షకు చైనా వెళ్లడానికి ఖర్చుల కోసం రూ.1.99 లక్షలు కళాశాల తరుపున ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించాలని మంచి క్రీడతో ముందకు వెళ్లాలని కోరారు. గతంలో కూడ ఈ అకాంక్ష సౌత్ ఇండియాలో జరిగిన గేమ్స్‌లో రెండవస్థానంలో ఇండియా లెవెల్‌లో జరిగిన పోటీల్లో మూడవస్థానం రావడం గర్వకారణం అన్నారు. ఈసందర్భంగా అకాంక్షను అభినందించారు. ఈసమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, లలితా సరస్వతీ, కుమార్, సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజేపి పార్టీలోకి టిడిపి నాయకులు చేరిక



**ఎమ్మిగనూరు. జూన్ 20 ప్రభాతవార్త:** బిజేపి పార్టీ దేశంలో ఎంతో శక్తివంతమైన పార్టీ అని ఎవ్వరు ఎన్ని పార్టీలు పెట్టుకోన్న బిజేపి పార్టీతో కలసి ఉండే పరిస్థితి ఉందని రాష్ట్రంలో అబివృద్ధి అంటే ఒక్క బిజేపితోనే సాధ్యం అని ఎమ్మిగనూరు నియోజికవర్గ ఇన్‌చార్జి కెఆర్ మురహరి రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బిజేపి పార్టి కార్యలయం నందు దాదాపు 100మంది టిడిపి పార్టీకి చెందిన వారు చేరారని మోడిగారు చేస్తున్న పాలనను చూసి అకర్షతులై పార్టీలోకి వస్తున్నరన్నారు. టిడిపి పట్టణ కార్యదర్శిగా ఉన్న జెట్టప్ప నుండి 50 మంది కార్యకర్తలు చేరారని, అలగే గోనెగండ్ల మండలం అల్వాల గ్రామం నుండి కృపాకర్ నుండి 50మంది చేరారని ముందుగా కెఆర్ మురహరిరెడ్డికి పూలమాల వేసి సన్మానం చేశారు. మురహరిరెడ్డి వారికి పార్టీ కదువాలు కప్పి పార్టీ సిద్ధంతాలను తెలిపి రాబోయే రోజులలో బిజేపి పార్టీ ఎమ్మిగనూరులో కంచుకోటగా మారుతుందని కావునా ప్రతిఒక్కరు పార్టీలో చేరి బిజేపి పార్టి సిద్ధంతములతో నడవడము జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ముఖ్యంగా ఈనెల 23న జరుగు బహిరంగ సభకు అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కెఆర్ మురహరి రెడ్డి కోరారు.